teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 99 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 17 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## టీమిండియా జెర్సీ స్పాన్సర్‌పై బీసీసీఐ కీలక ప్రకటన

న్యూ జెర్సీ స్పాన్సర్షిప్‌ను దక్కించుకున్న అపోలో టైర్స్ సంస్థ




07





# సీబీఎస్ఈల్లో నిఘానేత్రం

## సీసీ కెమెరాలు తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ కీలక నిర్ణయం

- అన్ని చోట్ల కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు
- పరీక్షలకు హాజరు శాతం తప్పనిసరి
- ఆడియో, వీడియో రికార్డ్ అయ్యేలా కెమెరాలు ఉండాలి
- కనీసం 15 రోజుల ఫుటేజీను భద్రపరచాలని స్పష్టం





పరీక్షలపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ కీలక ప్రకటన చేసింది. ఇకపై విద్యార్థులకు 75 శాతం అటెండెన్స్ ఉంటేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఫలితాల వెల్లడికి ఇంటర్నేషనల్ అసైన్‌మెంట్ తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లుగా అధికారులు వెల్లడించారు.



## సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలు

.. వివరాలు 2లో



## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం

విజయం కోసం వ్యూహాలపై నాయకులతో కేటీఆర్ చర్చ

.. వివరాలు 2లో

## తెలంగాణలో అతిపెద్ద అవినీతి తిమింగలం

### ఏడీఈపై ఏసీబీ భారీ ఆపరేషన్





- అసిస్టెంట్ ఇంజనీర్ అంబెడ్కర్ ఇంట్లో ఏకకాలంలో సోదాలు
- రూ. 200 కోట్లకు పైగా అక్రమాస్తులు గుర్తింపు
- రూ.2 కోట్ల నగదు, భారీగా బంగారం, భూములు స్వాధీనం
- లంచాల ఫిర్యాదులతో దర్యాప్తు ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ విద్యుత్ శాఖలో అతిపెద్ద అవినీతి తిమింగలంపై ఏసీబీ ఆపరేషన్ లో వెలుగుచూసిన వైనం. తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మంగళవారం ఉదయం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఓ అసిస్టెంట్

మిగతా 2 లో



## మెట్రో స్టేషన్‌లో పాస్ పోర్టు సేవా కేంద్రం

దేశంలోనే తొలిసారిగా ప్రారంభం


హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగర ప్రజలకు గుడ్ న్యూస్. దేశంలోనే తొలిసారిగా మెట్రో స్టేషన్‌లో పాస్ పోర్టు సేవా కేంద్రం

మిగతా 2 లో

## ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

సోనూ సూద్, యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పలకు నోటీసులు

1xBet యాప్ మనీలాండరింగ్ కేసులో విచారణ



02




## ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలి

- వైద్య సేవల నిలిపివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- హాస్పిటళ్ల యాజమాన్యాలకు ఆరోగ్యశ్రీ సీఈవో విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలని ప్రైవేటు హాస్పిటళ్ల యాజమాన్యాలకు ఆరోగ్యశ్రీ సీఈవో

మిగతా 2 లో

## బంగారం, రాగి అన్వేషణకు సింగరేణికి లైసెన్సులు

- కిషన్ రెడ్డి చేతుల మీదుగా అనుమతి పత్రాలు అందజేత
- వేలంలో 37.75% రాయల్టీతో దక్కించుకున్న సింగరేణి
- 199 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అన్వేషణ పనులు
- దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చాలని కేంద్ర మంత్రి పిలుపు





02



02

## అటవీ అధికారులపై దాడులు చేస్తే పీడీ యాక్టు

మంత్రి కొండా సురేఖ స్పష్టం




02

## మాజీ సీఎస్ ఎస్‌కె జోషికి హైకోర్టులో ఊరట

ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దు

ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిన కోర్టు

## యువ ఫిల్మ్ మేకర్స్‌కు బతుకమ్మ ఛాలెంజ్

యువతను ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమం

ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పోటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యువ ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు సరికొత్త పోటీని నిర్వహిస్తోంది. బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్

మిగతా 2 లో






02

## కేంద్ర మంత్రులతో మంత్రి తుమ్మల భేటీ

గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయంపై చర్చ

యూరియా కొరతపై విజ్ఞప్తి

కేంద్రం నుండి సానుకూల స్పందన

## మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు

- మెట్రోలో సెక్యూరిటీలుగా 20 మంది నియామకం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా పత్రాలు అందజేత
- ట్రాఫిక్ అసిస్టెంట్స్ తర్వాత ట్రాన్స్‌జెండర్లకు మరో అవకాశం
- ఆత్మగౌరవంతో కూడిన జీవితం అందించడమే ప్రభుత్వ లక్ష్యం




04

# సీబీఎస్ఈలో నిఘానేత్రం

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): పరీక్షలపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ కీలక ప్రకటన చేసింది. ఇకపై విద్యార్థులకు 75 శాతం అటెండెన్స్ ఉంటేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఫలితాల వెల్లడికి ఇంటర్నేషనల్ అసైన్‌మెంట్ తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లుగా అధికారులు వెల్లడించారు. అయితే, హాజరు శాతం తక్కువగా ఉంటే అసైన్‌మెంట్స్ సాధ్యం కావడం లేదని బోర్డు తాజాగా వెల్లడించింది. దీంతో ప్రతి విద్యార్థికి ఎట్టి పరిస్థితుల్లో 75 శాతం అటెండెన్స్ తప్పసరి నిబంధన అమలు చేయాలని తాజాగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్ణయం తీసుకుంది.

ఇక ఇటీవలే స్కూళ్లలో భద్రతపై సీబీఎస్ఈ కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాలు తప్పనిసరి చేసినట్లుగా అధికారులు వెల్లడించారు. కనీసం 15 రోజుల ఫుటేజ్ భద్రపరచాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా తప్పనిసరిగా కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంట్రీ, ఎగ్జిట్ రూట్లతో పాటు పాఠశాల పరిధిలో అన్ని చోట్ల కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించింది. ఆడియో, వీడియో రికార్డయ్యేలా కెమెరాలు ఉండాలని తెలిపింది.




केन्द्रीय माध्यमिक शिक्षा बोर्ड

CENTRAL BOARD OF SECONDARY EDUCATION

No.CE/CBSE/2024/ September 25, 2024

To

All the Principals/Head of Institutions
Schools affiliated to CBSE

Subject: CCTV Policy for Board's Examinations – regarding

Madam/Sir,

You are aware that CBSE is holding Class X & XII Examinations in India and in 26 countries abroad. In the year 2025, approximately 44 lakh students will be appearing in the Class X and Class XII Board examinations. For holding these examinations, approximately 8000 schools will be fixed as the examination centres.

The Board has decided that all the schools which would be fixed as an examination centre must have the facility of closed-circuit television (CCTV). If any school does not have a CCTV facility, the school will not be considered for fixing the examination centre.

To ensure that examinations are conducted smoothly and fairly, a CCTV Policy has been developed by the CBSE which is enclosed herewith. All the schools are directed to ensure that they have CCTV installed in their schools as per the policy if they do not have and wish to convey their consent to the Board for fixing their school as an examination centre.

For needful action please.

Yours faithfully,
(Dr. Sanyam Bhardwaj)
Controller of Examinations

Enclosure: As above

# యువ ఫిల్మ్ మేకర్స్‌కు బతుకమ్మ ఛాలెంజ్

మొదటి పేజీ తరువాయి

ఛాలెంజ్ పేరుతో నిర్వహిస్తున్న ఈ పోటీలో షార్ట్ ఫిల్మ్, పాటల విభాగాల్లో ఎంట్రీలను ఆహ్వానిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన, సంక్షేమ పథకాలు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పండుగలు, కళారూపాలను ఈ పోటీలకు థీమ్‌లుగా ఎంచుకున్నారు.

**పోటీ వివరాలు, నియమాలు.**

ఈ పోటీలో పాల్గొనేందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయి.

వయస్సు: పాల్గొనేవారి వయస్సు 40 ఏళ్ల లోపు ఉండాలి.

నిడివి: షార్ట్ ఫిల్మ్ 3 నిమిషాలకు మించకూడదు, పాటలు 5 నిమిషాలకు మించకూడదు.

రిజల్యూషన్: వీడియోలు 4K రిజల్యూషన్‌లో ఉండాలి.

విషయం: పోటీ థీమ్‌లకు అనుగుణంగా ఉండాలి.

ప్రత్యేకత: వీడియోలు గతంలో ఎక్కడా ప్రదర్శించి ఉండకూడదు. ఈ పోటీ కోసం ప్రత్యేకంగా చిత్రీకరించినవై ఉండాలి.

**భారీ నగదు బహుమతులు:**

ప్రథమ బహుమతి: రూ. 3 లక్షలు
ద్వితీయ బహుమతి: రూ. 2 లక్షలు
తృతీయ బహుమతి: రూ. 1 లక్ష
కన్సొలేషన్ బహుమతి: రూ. 20 వేలు (ఐదుగురికి)
విజేతలందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేస్తారు.

**ఎంట్రీలు పంపే విధానం:** పోటీలో పాల్గొనాలనుకునేవారు తమ ఎంట్రీలను సెప్టెంబర్ 30, 2025లోగా పంపించాలి. ఎంట్రీలను మెయిల్, లేదా వాట్సాప్ నంబర్‌కు పంపవచ్చు. E mail: youngfilmmakerschallenge@gmail.com


Whatsapp: 8125834009 (వాట్సాప్ మాత్రమే). అందిన ఎంట్రీలను నిర్ణేతల జ్యూరీ పరిశీలించి, విజేతలను ఎంపిక చేస్తుంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు ఈ పోటీ వివరాలను వెల్లడించారు.

# డ్యూటీ మీట్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సీఎం అభినందనలు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వేదికగా జరిగిన జైళ్ల శాఖ 7వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్ 2025 లో పతకాలు సాధించిన క్రీడాకారులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ నెల 9 నుంచి 11 వ తేదీ వరకు 7 వ 'అఖిల భారత ప్రిజన్ డ్యూటీ మీట్– 2025' హైదరాబాద్ వేదికగా జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు పాల్గొన్న ఈ డ్యూటీ మీట్ పోటీల్లో మొత్తం 133 పతకాల్లో తెలంగాణ 28 (21 బంగారు, 3 కాంస్య) పతకాలు సాధించింది. డ్యూటీ మీట్ ముగిసిన సందర్భంగా అధికారులు విజేతలతో కలిసి మర్యాద పూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన వారందరినీ ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రాతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దూకుడు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్, మనీ లాండరింగ్ కేసులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంగళవారం దూకుడు పెంచింది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసిన కేసులో ఉన్న ప్రముఖులకు వరుసపెట్టి నోటీసులు అందజేస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం మాజీ క్రికెటర్లు అయిన రాబిన్ ఉతప్ప, యువరాజ్ సింగ్ లకు నోటీసులు ఇవ్వగా తాజాగా బాలీవుట్ స్టార్ హీరో, సమాజ సేవకుడిగా పేరు తెచ్చుకున్న నటుడు సోనూ సూద్ కు నోటీసులు ఇచ్చింది. మనీలాండరింగ్ కేసులో సెప్టెంబర్ 24న విచారణకు హాజరు కావాలని సోనూ సూద్ కు ఇచ్చిన నోటీసుల్లో ఈడీ పేర్కొంది. ఇది "1%ఇడీవ్%" అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించి జరుగుతున్న మనీ లాండరింగ్ కేసులో భాగం. ఇదే కేసులో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్‌ను సెప్టెంబరు 23న, రాబిన్ ఉతప్పను సెప్టెంబర్ 22న విచారణకు పిలిచింది. ఈ కేసు మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద దర్యాప్తు జరుగుతోంది. ఈడీ అధికారుల సమాచారం ప్రకారం, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా వచ్చిన నిధులు, చెల్లింపులు, అలాగే సెలబ్రిటీలు చేసిన ప్రచారాలు, ఎండోర్స్మెంట్స్ లో వారి పాత్ర పై ప్రశ్నలు ఉంటాయి. సోనూ సూద్ యాప్ ప్రమోషన్‌లో భాగం అయ్యారా? ఆర్థిక లావాదేవీల్లో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నాయా? అనే అంశాలపై ఈడీ దృష్టి సారించింది. ఈ కేసు దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల దుర్వినియోగంపై మరోసారి చర్చను తెరపైకి తెచ్చింది.



# ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలి

మొదటి పేజీ తరువాయి

ఉదయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వైద్య సేవల నిలిపివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, గడిచిన 21 నెలల్లో రూ.1779 కోట్లను హాస్పిటళ్లకు ప్రభుత్వం చెల్లించిందని ఆయన వెల్లడించారు. ప్యాకేజీల చార్జీల పెంపు కోసం ప్రైవేటు హాస్పిటళ్ల యాజమాన్యాలు దశాబ్దకాలం ఎదురుచూశాయని, ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికి పైగా పెంచిన విషయాన్ని సీఈవో గుర్తు చేశారు.

కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్యశ్రీలో చేర్చి పేషెంట్లను ప్రభుత్వం ఆదుకుందన్నారు. చార్జీల పెంపు, కొత్త ప్యాకేజీల చేర్పుతో అదనంగా రూ.487.29 కోట్లు పేషెంట్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. 2014 నుంచి 2023 నవంబర్ వరకు సగటున నెలకు రూ. 57 కోట్లు హాస్పిటళ్లకు చెల్లించగా, 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటున నెలకు రూ.75 కోట్లు చెల్లించామని తెలిపారు. ప్రస్తుతం నెలకు రూ.95 కోట్లు చెల్లిస్తున్నామని, హాస్పిటళ్ల యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు నెలకు వంద కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని ఉదయ్ వెల్లడించారు. హాస్పిటల్స్ యాజమాన్యాల ఇతర విజ్ఞప్తుల విషయంలోనూ ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఉదయ్ తెలిపారు. ఈ నేపథ్యంలో సేవల నిలిపివేత నిర్ణయాన్ని విరమించుకోవాలని హాస్పిటళ్ల యాజమాన్యాలకు సీఈవో విజ్ఞప్తి చేశారు. కాగా, మంగళవారం అర్ధరాత్రి నుంచి 'ఆరోగ్యశ్రీ' సేవలను నిలిపివేయనున్నట్లు తెలంగాణ నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే.

# మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు

**మెట్రోలో సెక్యూరిటీలుగా 20 మంది నియామకం**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా పత్రాలు అందజేత**

**ట్రాఫిక్ అసిస్టెంట్స్ తర్వాత ట్రాన్స్‌జెండర్లకు మరో అవకాశం**

**ఆత్మగౌరవంతో కూడిన జీవితం అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ట్రాన్స్ జెండర్ల ఉపాధి విషయంలో పలు చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా ట్రాన్స్ జెండర్లను నియమించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం. తాజాగా హైదరాబాద్ మెట్రో రైళ్లలో సెక్యూరిటీ గార్డులుగా వారిని నియమించింది.



ఈ మేరకు మంగళవారం 20 మంది ట్రాన్స్ జెండర్లకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం టాన్స్ జెండర్స్ కు ఆత్మగౌరవంతో కూడిన జీవితం అందిస్తుందని చెప్పారు. ట్రాన్స్ జెండర్లు సమాజంలో తక్కువేమి కాదని వారికీ తలెత్తుకుని జీవించే హక్కు ఉందని నిరూపించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద భిక్షమెత్తిన ట్రాన్స్ జెండర్స్ కు ట్రాఫిక్ అసిస్టెంట్స్ గా అవకాశం కల్పించిన రేవంత్ రెడ్డి ఆలోచనతోనే ఇప్పుడు హైదరాబాద్ మెట్రోలో 20 మంది సెక్యూరిటీ గార్డులుగా నియమించిందని ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ పోస్టుల కోసం సుమారు 300–400 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో నైపుణ్యం ఉన్న వారిని ఎంపిక చేశామన్నారు. వారి భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# తెలంగాణలో అతిపెద్ద అవినీతి తిమింగలం

మొదటి పేజీ తరువాయి



డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ)పై భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏడీఈ అంబెద్కర్ నివాసం మరియు ఆయన బినామీలు, బంధువుల ఇళ్లపై 18 బృందాలుగా విడిపోయి ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి.

ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు భారీ మొత్తంలో అక్రమాస్తులను గుర్తించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, అంబెద్కర్ మరియు ఆయన బినామీల పేర్లపై ఉన్న మొత్తం ఆస్తుల విలువ రూ.200 కోట్లకు పైగా ఉండవచ్చని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

**సోదాల్లో గుర్తించిన అక్రమాస్తులు:**

రూ.2 కోట్లకు పైగా నగదు, భారీగా బంగారు ఆభరణాలు

మూడు ప్లాట్లు, గచ్చిబౌలిలో ఒక భవనం, 10 ఎకరాల వ్యవసాయ భూమి

లి 1,000 చదరపు గజాల ఫామ్‌హౌస్ ఏసీబీ బృందాలు హైదరాబాద్‌లోని మణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో సోదాలు నిర్వహించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని బినామీ సతీష్ ఇంట్లో ఏకంగా రూ.2 కోట్ల నగదు కట్టల రూపంలో పట్టుబడింది. ఈ నగదు అంబెద్కర్ అక్రమ సంపాదనలో భాగమని అధికారులు ధృవీకరించారు. సోదాల సందర్భంగా పెద్ద ఎత్తున అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, కీలక పత్రాలు లభించాయి.

అంబెద్కర్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ, పనులు చేసిన కాంట్రాక్టర్ల నుంచి భారీగా లంచాలు డిమాండ్ చేశారని, దీనిపై అందిన ఫిర్యాదుల మేరకు ఏసీబీ ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ కేసులో అంబెద్కర్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కింద ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# మెట్రో స్టేషన్ లో పాస్ పోర్టు సేవా కేంద్రం

మొదటి పేజీ తరువాయి


ప్రారంభమైంది. హైదరాబాద్ మహాత్మ గాంధీ బస్ స్టేషన్ మెట్రో స్టేషన్ లో పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించింది తెలంగాణ ప్రభుత్వం. మంగళవారం ఉదయం పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రతిరోజూ 4 వేల 500 పాస్ పోర్టులు జారీ చేసే సామర్థ్యం ఈ సెంటర్ కు ఉన్నట్లు మంత్రి తెలిపారు. మెట్రో స్టేషన్, బస్ స్టాండ్ కాంప్లెక్స్ లో పాస్ పోర్టు కేంద్రం ఏర్పాటు చేయడం దేశంలోనే ఇది మొదటిసారి అని సందర్భంగా మంత్రి పొన్నం తెలిపారు. ప్రజలకు అత్యంత వేగంగా, పారదర్శకంగా పాస్ పోర్టును అందించేందుకు మెట్రో స్టేషన్ లో ప్రారంభించినట్లు తెలిపారు. అదికారులు వీలైనంత త్వరగా నిబంధనలకు అనుకూలంగా పాస్ పోర్టులు జారీ చేయాలని సూచించారు. అదే విధంగా పోలీస్ వెరిఫికేషన్ కూడా జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాల్సిందిగా ఆయన సూచించారు.

హైదరాబాద్ ఓల్డ్ సిటీలో పాస్ పోర్టు జారీ కోసం డిమాండ్ క్రమక్రమంగా పెరుగుతోంది. కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎప్పట్నుంచో అభ్యర్థిస్తున్నారు. ఓల్డ్ సిటీ అవసరాల దష్ట్యా ప్రారంభిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం మొత్తం ఐదు పాస్ పోర్టు కేంద్రాలున్నాయి. అందులో మూడు హైదరాబాద్ లోని అమీర్ పేట్, బేగంపేట్, టోలిచౌకి ప్రాంతాల్లో ఉన్నాయి. MGBSలో ప్రారంభించే ఈ పాస్ పోర్టు కేంద్రం సిటీలో నాలుగో సెంటర్.

# సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. అలాగే సెప్టెంబర్ 17న దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన్నని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నారు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మోడీ నాయకత్వంలో గుజరాత్ గొప్పగా అభివృద్ధి చెందిందని, వారి నాయకత్వంలో ప్రపంచ చిత్రపటం మీద భారత జాతి గౌరవం, ఔన్నత్యం గొప్పగా పెరిగిందన్నారు. పేద దేశంగా ముద్రపడ్డ భారత్.. మోడీ నాయకత్వంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. రాబోయే కాలంలో మోడీ మరింత ఆరోగ్యంగా ఉండి, దేశాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

